25న కుసుమహరుల వ్రతకల్పం

నల్లకుంట: డివిజన్‌ పరిధిలోని టీఆర్టీ కాలనీలో ఉన్న శ్రీకుసుమ హరనాథ ఆశ్రమంలో ఈనెల 25న ఉదయం 10గంటలకు 'శ్రీ కుసుమహరుల వ్రతకల్పం'ఉంటుందని ఆశ్రమ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12గంటలకు 'కుసుమహరుల వ్రతకల్పం'పుస్త కావిష్కరణ ఉంటుందని చెప్పారు. అనంతరం ప్రసాద వితరణ, మధ్యాహ్నం 2గంటలకు నామసంకీర్తన ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆశ్రమ నిర్వాహకులు కోరారు.

జాబ్‌ మేళాకు విశేష స్పందన

కాచిగూడ: నారాయణగూడలోని పద్మశాలి భవ న్‌లో నిర్వహించిన జాబ్‌మేళాను శుక్రవారం జాగృతి విద్యాసంస్థల చైర్మన్‌ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. జాతీయ, అంతర్జాతీయ సం స్థలు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ఆఫర్‌ లెటర్లు అందజేశారు. ఈ మేళాకు యువత నుం చి విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సి పాల్‌ జోసెఫిన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు శశికిరణ్‌రెడ్డి, నీతారెడ్డి, ఫ్యాకల్టీస్‌ మధుసూదన్‌రెడ్డి, బి.సంతోష్‌రెడ్డి, మేఘా, రాగిణి, అరవింద్‌, జాఫర్‌, మహేశ్వర్‌, ప్రసాద్‌ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ ఆదాయం రూ.2,10,330



చిక్కడపల్లి: వివేక్‌నగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయ 20 రోజుల హుండీ డబ్బులను శుక్ర వారం లెక్కించారు. ఆలయ ఈవో దేవనాథం, దేవాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్‌ జానకీ సుధాకర్‌ ఆధ్వర్యంలో దేవాదాయశాఖ ఇన్‌స్పె క్టర్‌ సురేఖ పర్యవేక్షణలో డబ్బులు లెక్కించగా రూ.2,10, 330 ఆదాయం వచ్చిందని తెలి పారు. ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగు తాయని వేదపండితుడు బుగ్గ లక్ష్మీపతిశర్మ, కమిటీ సభ్యులు హరీశ్‌, సుబ్బారావు, ఎన్‌. శ్యామ్‌, ఎ.బాలకుమార్‌, సిబ్బంది పాల్గొన్నారు.

రతన్‌టాటా ఎక్సలెన్సీ అవార్డుకు ప్రొ.రేణుకాసాగర్‌ ఎంపిక



కాచిగూడ: బిజినెస్‌ మేనే జ్‌మెంట్‌లో నిరంతరం సేవలందిస్తూ బర్కత్‌పు రలోని రాజాబహదూర్‌ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల ఎం బీఏ డైరెక్టర్‌గా వ్యవహరి స్తున్న ప్రొ. రేణుకాసాగర్‌ను రతన్‌టాటా ఎక్స లెన్సీ అవార్డు–2024కు ఎంపిక చేసినట్లు తెలం గాణ సిటిజన్‌ కౌన్సిల్‌ అధ్యక్షుడు డా. రాజ్‌నారా యణ్‌ ముదిరాజ్‌ తెలిపారు. ఈనెల 28వ తేదీన బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరి షత్‌ ఆడిటోరియంలో రేణుకాసాగర్‌కు అవార్డు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రముఖ పారి శ్రామికవేత్త రతన్‌టాటా జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

మర్యాదపూర్వక కలయిక



ముషీరాబాద్‌: రాజ్యసభ సభ్యుడు, సికింద్రా బాద్‌ జిల్లా కాంగ్రెస్‌ అధ్యక్షుడు ఎం.అనిల్‌కుమా ర్‌యాదవ్‌ శుక్రవారం ఢిల్లీలో ఎంపీ ప్రియాంక గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీ వల వయనాడు నుంచి ఆమె ఎంపీగా ఘన విజయం సాధించిన నేపథ్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్మశానవాటికలో డ్రైనేజీ మరమ్మతులు పూర్తి



శ్రీరాంనగర్‌ బస్తీలో డ్రైనేజీ మరమ్మతులు చేయిస్తున్న అధికారి జ్యోతి, లోకేష్‌యాదవ్‌

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: రాంనగర్‌ డివిజన్‌ శ్రీరాంనగర్‌ బస్తీ శ్మశానవాటికలో కొంత కాలం గా డ్రైనేజీ పొంగుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్థానికుల నుంచి ఫిర్యాదు అందుకున్న కాంగ్రెస్‌ నేత లోకేష్‌యా దవ్‌ స్పందించి వాటర్‌వర్క్స్‌ మేనేజర్‌ జ్యోతితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. దీనితో స్థానికులు లోకేష్‌యాదవ్‌తో పాటు వాటర్‌ వర్క్స్‌ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్‌ అధికారి జ్యోతి, నాయకులు పి. నరేష్‌, జబ్బర్‌, బి. గంగాధర్‌, బి.రవి, ప్రేమ్‌కుమార్‌ తదిత రులు పాల్గొన్నారు.

ఒకటవుతున్న రెండు న్యూ డెమోక్రసీలు

- 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సభ
- విలేకరుల సమావేశంలో వెల్లడించిన ఇరుపార్టీల నేతలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రెండు న్యూ డెమోక్రసీ పార్టీల నేతలు వేములపల్లి వెంకటరామయ్య, ఎస్‌.వెంకటేశ్వర్‌రావు, కె.గోవర్ధన్‌, జేవీ చలపతిరావు

ముషీరాబాద్‌: పన్నెండేళ్ల క్రితం విడిపోయి వివిధ కార్యక్రమాలను వేర్వేరుగా నిర్వహిస్తూ ఒకే పేరుతో ఉన్న రెండు న్యూ డెమోక్రసీ పార్టీలు ఒక్కటవుతు న్నట్లు ఆ పార్టీ అగ్ర నాయకులు శుక్రవారం విద్యా నగర్‌లోని మార్క్స్‌ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో స్పష్టం చేశారు. ఈ నెల 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభలో అధి కారికంగా రెండు పార్టీలు విలీనం అవుతున్నట్లు ప్రక టించనున్నట్లు ఇరు పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, ఎస్‌.వెంకటేశ్వర్‌ రావు, జేవీ చలపతిరావు, కె.గోవర్ధన్‌ ప్రకటించారు.

2013లో చీలిక...

◆ సీపీఐ(ఎంఎల్‌) న్యూ డెమోక్రసీ పార్టీలో 2013లో చీలిక ఏర్పడిందని రాయల సుభాష్‌చంద్ర బోస్‌, డీవీ కృష్ణ, పోటు సూర్యం, జేవీ చలపతిరావు తదితర నాయకత్వంలో ఒక న్యూడెమోక్రసీ, చం ద్రం, ఎస్‌.వెంకటేశ్వర్‌రావు, కె.గోవర్ధన్‌, సంధ్య తదితరుల నేతృత్వంలో మరొక న్యూ డెమోక్రసీ ఏర్పడ్డాయన్నారు. అయితే 2022లో రాయల సుభా ష్‌చంద్ర బోస్‌, డీవీకృష్ణ, పోటు రంగారావు తదితరుల నాయకత్వంలో న్యూ డెమోక్రసీ నుంచి విడిపోయి మాస్‌లైన్‌ పేరుతో మరో పార్టీని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. దీంతో అప్పటి వరకు అదే పార్టీలో ఉన్న పోటు సూర్యం, వేము లపల్లి వెంకటరామయ్య, గాదె దివాకర్‌, పి.ప్రసాద్‌, జేవీ చలపతిరావు తదితరులు మరో న్యూ డెమో క్రసీ పార్టీతో గత ఎనిమిది నెలలుగా ఐక్యత చర్చలు జరిపారు. భావ సారూప్యత ఉన్న ఈ రెండు పార్టీలు ఒకటి కావాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

చీలికలతో పార్టీకి పూడ్చుకోలేని నష్టం...

◆ భారతదేశంలోని విప్లవ పార్టీలు 1971లో, 84లో, 2013లో, 2022లో చీలిపోయాయని ఈ చీలికలు శత్రువు చేసే నష్టం కంటే ఈ చీలికలతో ఎక్కువ నష్టం వాటిల్లిందని అభిప్రాయపడ్డారు. రాజకీయ సిద్ధాంతపరమైన, ఎత్తుగడల మీద, నిర్మాణపరమైన విషయాల మీద బిన్నాభిప్రా యాలు ఉండటం సహజం అని అయితే అవి చీలిక లకు కారణం కాకూడదని పేర్కొన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు స్వయంకృతాపరాదం వల్లే చీలికలు జరిగినట్లు వారు అభిప్రాయపడ్డారు. భవి ష్యత్‌లో ఈ చీలికలకు ఫుల్‌స్టాప్‌ పెట్టాలని భావిం చడం వల్లే ఈ రెండు విప్లవ పార్టీలు ఐక్యం అవుతు న్నాయని అన్నారు. భవిష్యత్‌లో ఇతర విప్లవ సంస్థ లతో కూడా చర్చించి ఐక్యం విప్లవోద్యమాన్ని నిర్మించడానికి కృషి చేస్తామని తెలిపారు.

విప్లవోద్యమానికి ఈ ఐక్యత తోడ్పడుతుంది..

◆ అందులో భాగంగా తమిళనాడు కేంద్రంగా ఉన్న స్టేట్‌ ఆర్గనైజింగ్‌ కమిటీ, అస్సాం కేంద్రంగా పని చేస్తున్న సీపీఐఎంఎల్‌ పీసీసీతో చర్చలు జరుపుతు న్నట్లు వారు తెలిపారు. హిందుత్వ ఫాసిస్టు నిర్బం ధం ప్రజల మీద, ప్రజాస్వామికవాదుల ముంచుకొ స్తోందని అన్నారు. దానికి వ్యతిరేకంగా కలిసి వచ్చే అన్ని శక్తులను కలుపుకొని ఐక్యవేదికలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని తెలిపారు. అలాంటి విప్లవోద్యమానికి ఈ ఐక్యత తోడ్పడుతుందన్నారు. ఈ ఐక్యతను ప్రజలు కూడా ఆహ్వానిస్తారని వారు ఆకాంక్షించారు.

నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి కృషి



గోల్నాకలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

అంబర్‌పేట: నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ అన్నారు. గోల్నాక డివిజన్‌ అంజుమన్‌ బాడ ప్రాంతంలో రూ.10లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఆయన కార్పొరేటర్‌ దూసరి లావ ణ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పించేందుకు పనులను శర వేగంగా చేపడుతున్నామని అన్నారు. అనంతరం స్థానికంగా ప్రజా సమస్యలపై ఆయన అధికారు లతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో బీఆ ర్‌ఎస్‌ నాయకులు బుచ్చిరెడ్డి, సురేష్‌గౌడ్‌, నర్సింగ్‌ యాదవ్‌, అధికారులు పాల్గొన్నారు.

డొమెస్టిక్‌ వర్కర్స్‌ కోసం ప్రత్యేక చట్టం రూపొందించాలి



రౌండ్‌ టేబుల్‌ సమావేశంలో మాట్లాడుతున్న డీవీఎఫ్‌ జాతీయ కన్వీనర్‌ పి.శంకర్‌

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: గృహకార్మికుల (డొమె స్టిక్‌ వర్కర్స్‌) సంక్షేమానికి సమగ్ర చట్టం రూపొం దించాలని పలువురు వక్తలు డిమాండ్‌ చేశారు. శుక్ర వారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ డొమెస్టిక్‌ వర్కర్స్‌ యూనియన్‌, జాతీయ డొమెస్టిక్‌ వర్కర్స్‌ వెల్ఫేర్‌ సంస్థ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్‌ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీవీఎఫ్‌ జాతీయ కన్వీనర్‌ పి.శంకర్‌, సామాజిక కార్యకర్త సజయ, ఎంవీ ఫౌండేషన్‌ జాతీయ కన్వీనర్‌ ఆర్‌.వెం కట్‌రెడ్డి, ప్రొ. వాసంతి తదితరులు మాట్లాడారు. విదేశాలలో ఉన్న డొమెస్టిక్‌ వర్కర్స్‌ చట్టాలను ఇక్కడ అమలు చేయాలన్నారు. గృహ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. కనీస వేతనాలు చెల్లించే విధంగా చట్టం చేయాలని డిమాండ్‌ చేశారు. బడి ఈడు పిల్లలు పనికి వెళ్లకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు వర్గీస్‌, కొండవీటి సత్యవతి, సిస్టర్‌ లిజీజోసఫ్‌, కన్నెగంటి రవి, కొండవీటి సత్యవ తి, పులి కల్పన తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఫిష్‌మార్కెట్‌లోని ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్‌, వైద్యులు, నాయకులు

ముషీరాబాద్‌: ప్రభుత్వంతో పాటు కార్పొరేట్‌ సం స్థలు మానవత దృక్పథంతో ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ కోరారు. రోటరీ క్లబ్‌ హైదరాబాద్‌ ఈస్ట్‌, ఎం ఎన్‌జే కేన్సర్‌ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌ నేత దీన్‌దయాల్‌రెడ్డి సహకారంతో ఉచిత కేన్సర్‌ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఫిష్‌మార్కెట్‌లోని గంగపుత్ర సంఘం భవనంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేన్సర్‌ బారిన పడిన వారికి సకా లంలో వైద్యం అందిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. అనంతరం పరీక్షలు చేయించుకున్న మహిళలకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్‌ అధ్యక్షుడు టీఎంఎస్‌ చౌద రి, డైరెక్టర్‌ శ్రీకాంత్‌రెడ్డి, ఎంఎన్‌జే కేన్సర్‌ ఆస్పత్రి కోఆర్డినేటర్‌ ప్రసాద్‌, కార్యదర్శి రాధేశ్యామ్‌, బీఆ ర్‌ఎస్‌ నేతలు ముఠా జైసింహ, శ్రీధర్‌రెడ్డి, శివముది రాజ్‌, శ్రీధర్‌చారి, సయ్యద్‌ అహ్మద్‌ భక్తియార్‌ తది తరులు పాల్గొన్నారు.

గురుకుల వసతి గృహానికి తప్పిన ప్రమాదం!

బాణాసంచా నిప్పురవ్వలు పడటంతో అంటుకున్న మంటలు



అంబర్‌పేట: మైనార్టీ గురుకుల్‌ వసతి గృహానికి తృ టిలో అగ్ని ప్రమాదం తప్పింది. ఈ సంఘటన గురువారం రాత్రి అంబర్‌పేట పోలీస్‌స్టేషన్‌ పరి ధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం.. అంబర్‌పేట ప్రధాన రోడ్డు ఇరానీ హోటల్‌ సమీపంలో మైనార్టీ బాలికల గురుకుల వసతి గృహం ఉంది. ఇదే రోడ్డులో రాత్రి పెళ్లి బారాత్‌లో పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చారు. దీంతో నిప్పు రవ్వలు హాస్టల్‌ భవనంపై ఉన్న డైనింగ్‌ సామగ్రిపై పడటంతో మంటలు అం టుకున్నాయి. చుట్టుపక్కల వారు గమనించి వెం టనే మంటలను ఆర్పివేసారు. సమాచారం అందు కున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారించారు. పెళ్లి బారాత్‌ నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఓం శ్రీస్వామియే శరణం అయ్యప్ప



డీడీకాలనీలోని కార్పొరేటర్‌ పద్మావెంకట్‌రెడ్డి నివాసంలో శుక్రవారం అయ్యప్పస్వామి మహా పడిపూజ కనులపండువగా జరిగింది. అయ్యప్ప మాలధారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. – అంబర్‌పేట

'బ్యాక్‌లాగ్‌ పోస్టుల భర్తీలో అక్రమాలు'

కాచిగూడ: బ్యాక్‌లాగ్‌ పోస్టుల భర్తీలో అక్ర మాలు జరుగుతున్నాయని తెలంగాణ నిరు ద్యోగ రక్షణ జేఏసీ చైర్మన్‌ డాక్టర్‌ మహిపాల్‌ యాదవ్‌ ఆరోపించారు. బషీర్‌బాగ్‌ ప్రెస్‌క్ల బ్‌లో శుక్రారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాక్‌ లాగ్‌ ఉద్యోగాలను నోటిఫికేషన్‌ ద్వారానే భర్తీ చేయాలని అన్నారు. బ్యాక్‌లాగ్‌ పోస్టుల భర్తీలో ప్రభుత్వ అధికారులు, మధ్యవర్తులతో కుమ్మక్కై రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వికారాబాద్‌ జిల్లాతోపాటు ఇతర జిల్లాలో బ్యాక్‌ లాగ్‌ ఉద్యోగాలను అక్రమంగా అడ్డదా రిలో భర్తీకి సన్నా హాలు చేస్తున్నారని, ఈ భర్తీని ఆపకపోతే నిరుద్యోగుల తరఫున పోరా టం చేయడానికి ఎంతదూరమైనా వెళ్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

తెల్లారినా బంద్‌ చేయరు.!



కాచిగూడ: డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రాత్రి పగలనే తేడా లేకుండా వీధి దీపాలు వెలుగుతూ ఉన్నాయి. విషయం తెలుసుకున్న కాచిగూడ కార్పొరేటర్‌ ఉమారాణి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్‌ వృథా కాకుండా స్ట్రీట్‌ లైటింగ్‌ సిస్టమ్‌కు మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్‌లైట్స్‌ డీఈ అశోక్‌, ఏఈ సౌమ్య, బీజేపీ నేతలు సుభాష్‌పటేల్‌, రవీందర్‌, నర్సింగ్‌ యాదవ్‌, బి.భీమ్‌రాజ్‌, ఎస్‌.రవియాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి



చిక్కడపల్లి: 'అహో ఘంటసాల'శీర్షికతో త్యాగ రాయ గానసభలో శుక్రవారం నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. ఈ సంద ర్భంగా గాయనీ గాయకులు ఘంటసాల పాట లతో సభికులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు కోట శ్రీని వాసారావు ముఖ్యఅతిథిగా హాజరై గాయకుడు వి.ప్రభాకర్‌రావుకు ఆత్మీయ సత్కారం చేశారు.

ఉన్నత లక్ష్యంతో చదివితే ఉజ్వల భవిష్యత్‌

చిక్కడపల్లి: అశోక్‌నగర్‌ గీతాంజలి హైస్కూల్‌ వార్షికోత్సవం శుక్రవారం త్యాగరాయ గానస భలో జరిగింది. ఈ కార్యక్రమానికి సినీ రచయిత పరుచూరి వేంకటేశ్వరరావు ముఖ్యఅ తిథిగా హాజరై జ్యోతి ప్రజల్వన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్‌కు అడుగుపడు తుందని అన్నారు. విద్యార్థులకు తెలుగు సంప్ర దాయాలను తెలియజేయాల్సిన బాధ్యత ఉపా ధ్యాయులపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయనకు సీఎస్‌రావు థియేటర్స్‌ అవార్డును ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలోని నటీనటులు ప్రీతినిగం, నగేష్‌ కర్ర, ప్రొ. డీఎస్‌ఎన్‌ మూర్తి, పాఠశాల హెచ్‌ఎం ఎస్‌.శాంత, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

ఇదే అత్యుత్సాహం పరిష్కారంలో చూపండి

- రాంనగర్‌ బీజేపీ ప్రధాన కార్యదర్శి కె.ఉపేందర్‌
- సమాచారం ఇవ్వకుండానే కరెంట్‌ కట్‌ చేస్తున్న సిబ్బంది
- దురుసుగా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి



సుందరయ్యవిజ్ఞానకేంద్రం: రాంనగర్‌ డివిజన్‌లోని బాగ్‌లింగంపల్లి, అచ్చయ్యనగర్‌, ఎంఐజీ, ఎల్‌ఐజీ, హెచ్‌ఐజీ, తదితర ప్రాంతాలలో వినియోగదారులు విద్యుత్‌ బిల్లు చెల్లించకుండా ఆలస్యం చేస్తే ముం దస్తు సమాచారం లేకుండా లైన్‌మెన్‌, విద్యుత్‌ సిబ్బంది వచ్చి కరెంట్‌ కట్‌ చేసి పోతున్నారు. మావాళ్లు వచ్చి కరెంట్‌ బిల్లు చెల్లిస్తారని మహిళలు విన్నవించినా కరెంట్‌ కట్‌ చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ విషయంపై ఏఈ, లైన్‌మెన్‌ను ఆరా తీయగా విద్యుత్‌ బిల్లు చెల్లించనందుకే కరెంట్‌ కట్‌ చేశామని వారు నిర్లక్ష్యంగా సమాధానం చెబు తున్నారని రాంనగర్‌ బీజేపీ ప్రధాన కార్యదర్శి కె.ఉపేందర్‌ తెలిపారు. విద్యుత్‌ సమస్యల పరిష్కా రంలో ఆలస్యం చేసే అధికారులు... వినియోగదా రులు బిల్లుల చెల్లింపులో ఆలస్యం చేస్తే కరెంట్‌ కట్‌ చేయడంలో ముందుంటారని విమర్శించారు. ఇదే అత్యుత్సాహం విద్యుత్‌ సమస్యల పరిష్కారం లో కూడా చూపించాల న్నారు. కరెంట్‌ కట్‌ చేసిన తర్వాత బిల్లులు చెల్లించి సమాచారమిచ్చినా విద్యుత్‌ సిబ్బంది పట్టిం చుకోవడం లేదన్నారు. చేసేది లేక కార్యాలయానికి పోతే దొరకరని.. ఫోన్‌లో స్పందించరని.. చివరికి ఆయా సిబ్బందికి ఎంతో కొంత ముట్టచెబితే తప్పా తిరిగి కరెంట్‌ ఇవ్వడం లేదనే ఆరోపణలూ ఉన్నా యన్నారు. ముందస్తుగా సమాచారం లేకుండా కరెంట్‌ కట్‌ చేయడం సరైందికాదన్నారు. వినియో గదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. విద్యుత్‌ సిబ్బంది తీరు ఇలాగే కొనసాగితే విద్యుత్‌ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నాకు దిగు తామని హెచ్చరించారు.

'కథ సంకలనం.. కథల లోగిలి' ఆవిష్కరణ



లోగిలిని ఆవిష్కరిస్తున్న డాక్టర్‌ కేవీ రమణాచారి, పొత్తూరి విజయలక్ష్మి, ఓలేటి పార్వతీశం

చిక్కడపల్లి: లేఖిని రచయిత్రుల వేదిక ఆధ్వర్యంలో లేఖిని రచయిత్రుల 'కథ సంకలనం.. కథల లోగి లి'ఆవిష్కరణ శుక్రవారం త్యాగరాయ గానసభలో జరిగింది. విశ్రాంత ఐఏఎస్‌ అధికారి డాక్టర్‌ కేవీ రమణాచారి ముఖ్యఅతిథిగా సంకలనాన్ని ఆవిష్క రించి మాట్లాడారు. సంకలనంలోని కథలు పాఠకు లను చదివించేలా ఉన్నాయని అన్నారు. ఈ కథలు జ్ఞానాన్ని అందించేలా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రముఖ రచయిత్రి పొత్తూరి విజయలక్ష్మి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖులు ఓలేటి పార్వతీశం, ప్రసన్న రాణి, ఉషారాణి, అత్తలూరి విజయలక్ష్మి, అల్లూరి గౌరీ లక్ష్మి, రామేశ్వరి చెంగ ల్వల, నాగమణి, సరస్వతి, సంయుక్త, ఉమ, నళిని, జానకి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్సే..

- బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్‌
- రాహుల్‌గాంధీ సహనం కోల్పోయి బీజేపీ ఎంపీపై దాడి



లోయర్‌ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్‌ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బీజేవైఎం నేతలు

కవాడిగూడ: కాంగ్రెస్‌ పార్టీ అడుగడుగున అంబేడ్క ర్‌ను అవమానించడమే పనిగా పెట్టుకుందని బీజేవై ఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్‌ విమర్శించారు. శుక్రవారం లోయర్‌ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ విగ్రహం వద్ద కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వ్యాఖ్యల వక్రీకరణ, బీజేపీ ఎంపీలపై దాడులను నిరసిస్తూ ధర్నాకు దిగారు. ఈ సంద ర్భంగా రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడానికి సిద్ధమైన బీజేవైఎం నాయకులు పోలీ సులు అడ్డుకొని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం నేతలు మాట్లాడుతూ... పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీలపై దాడులు చేయడంతో పాటు అం బేడ్కర్‌ను అవమానించిన ఎంపీ రాహుల్‌గాంధీ వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాం డ్‌ చేశారు. లేకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంబేడ్కర్‌ను గౌరవిం చేది బీజేపీ పార్టీయేనని అన్నారు. దానికి గౌరవ సూచకంగా పార్లమెంట్‌లో అంబేడ్కర్‌ విగ్రహాన్ని ప్రతిష్ఠించిన పార్టీ బీజేపీ అని గుర్తు చేశారు. ఇప్ప టికైనా కాంగ్రెస్‌ నాయకులు అబద్ధాలను ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు.

మేమూ ఉన్నామంటూ మైనార్టీలు ముందుకొస్తున్నారు

పుస్తకావిష్కరణలో బుక్‌ఫెయిర్‌ అధ్యక్షుడు కవి యాకుబ్‌



సవారు - ముస్లిం సాహిత్య వ్యాసాల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సుంకిరెడ్డి నారాయణరెడ్డి, కవి యాకుబ్‌, పసునూరి రవీందర్‌ తదితరులు

కవాడిగూడ: హైదరాబాద్‌ బుక్‌ ఫెయిర్‌లో బోయి విజయభారతి వేదికపై శుక్రవారం పుస్తకాలు ఆవిష్కరణల కార్యక్రమం షురూ అయ్యింది. సంగిశెట్టి శ్రీనివాస్‌ రచించిన ''సవారు – ముస్లిం సాహిత్య వ్యాసాలు''పుస్తకాన్ని డాక్టర్‌ సుంకిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుక్‌ ఫెయిర్‌ అధ్యక్షుడు కవి యాకుబ్‌ మాట్లాడు తూ... సంగిశెట్టి శ్రీనివాస్‌ ప్రత్యేకంగా ముస్లిం సాహిత్యం మీద రాసిన వ్యాసాలు సాహిత్యానికి కొత్త వెలుగులను తీసుకొస్తాయని అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీతలు మెర్సీ మార్గరేట్‌, పసునూరి రవీందర్‌ మాట్లాడుతూ... కేవలం కొన్ని వర్గాల వారు, కొన్ని కులాల వారు రాసిన సాహిత్యమే చాలా కాలం చెలామని అవుతూ వచ్చేవన్నారు. ఈ క్రమంలో మేము ఉన్నాం.. మమ్మల్నీ గుర్తించం డి.. మా వాయిస్‌ కూడా వినండి అంటూ మైనారీ ్టలు ముందుకొస్తున్నారని అన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రముఖ రచయిత సాయిబాబా తదిత రులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్‌ కార్మికులకు రూ.5వేల బోనస్‌ చెల్లించాలి



ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం అందజేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్‌ వర్కర్స్‌ యూనియన్‌ నేతలు

ముషీరాబాద్‌: సింగరేణిలో అన్ని విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్‌ కార్మికులందరికి రూ.5వేల బోన స్‌ను వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్‌ కాం ట్రాక్ట్‌ వర్కర్స్‌ యూనియన్‌ రాష్ట్ర అధ్యక్ష, కార్యద ర్శులు జె.సీతారామయ్య, ఎం.డి.రాసుద్దీన్‌ డిమాం డ్‌ చేశారు. శుక్రవారం తెలంగాణ జనసమితి అధ్య క్షుడు, ఎమ్మెల్సీ ప్రొ. కొదండరాం, ఎమ్మెల్సీ కవిత, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌ జనక్‌ప్రసా ద్‌ను హైదరాబాద్‌లో వారిని కలిసి వినతిపత్రం అం దజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఓబీ డ్రైవర్లకు ఆపరేటర్లుగా గుర్తించాలని, ప్రమా దంలో మరణించిన కుటుంబాన్ని ఆదుకుని ఉద్యోగం ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం సింగరే ణిలో అమలు చేయాలని డిమాండ్‌ చేశారు. సింగ రేణి వ్యాప్తంగా రైల్వే సైడింగ్‌లో పని చేస్తున్న కార్మి కులకు చట్టబద్ధ హక్కులను అమలు చేయాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా ఖాళీగా ఉన్న క్వార్ట ర్స్‌ను కాంట్రాక్ట్‌ కార్మికులకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యద ర్శులు జి.అనురాధా, ఎం.శ్రీనివాస్‌, కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

వైఎంసీఏలో క్రిస్మస్‌ వేడుకలు



క్రిస్మస్‌ను పురస్కరించుకొని వైఎంసీఏ గ్రేటర్‌ హైదరాబాద్‌ ఆధ్వర్యంలో నారాయణగూడలోని వైఎంసీఏ కేంద్రంలో ఎక్యుమెనికల్‌ క్రిస్మస్‌ కరోల్‌ సేవా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్‌ ఫైనాన్స్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌ కె.దీపక్‌జాన్‌, పాస్టర్‌ సునిల్‌దేవులపల్లి, వైఎంసీఏ గ్రేటర్‌ హైదరాబాద్‌ జనరల్‌ సెక్రటరీ ప్రిస్టీలీ గైస్‌, బీజే వినయ్‌స్వరూప్‌ తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ